REGD. NO. M. 3152 వెల 2 అణాలు ESTD. 1930

# జమీన్‌రైతు

సంపుటి — 23
సంచిక — 51
★
21—12—51
శుక్రవారం

సంస్థాపకుడు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. * నెల్లూరు * సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# పరిసరాలబట్టి రంగుమారే కృష్ణరాజకీయాలు!

ఈ రాష్ట్ర రాజకీయాలలో కృష్ణా జిల్లా దొక విశిష్టస్థానం. జిల్లాలో ప్రతి వొక్కడు ఒకఖండ రాజకీయవేత్తలాసి. తలకొకదారి, తలకొకపార్టీ పరిసరాలనుబట్టి, సమయ సమయాలనుబట్టి ఊసరవెల్లిలా రంగులు మార్చేస్తారు. యీ రాజకీయ జీవుల పార్టీలా పరిణామ మందుతూ వుంటాయి!

బందరు పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి కొల్లిపర రమణయ్యనాయుడు నూ, బందరు, కైకలూరు, తాలూకాలలోను; గుడివాడ తాలూకాలోను వుండి, మార్పులెంగలవారే! ఆయన యే రాజకీయ రంగు వేసుకున్నా, యీ స్వజనమంతా ఒకటే అంటారు గమ్మత్తుగా. రమణయ్యనాయుడు గారు కాంగ్రెస్ అభ్యర్థి మాత్రమే గాదు; ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు కూడాను. అయినా యింతవరకు పై తాలూకాలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించమని ఆయన చెప్పుకో దగ్గ ప్రచారమే చెయ్యలేదు. కోపరేటివ్ సొసైటీలు పెట్టించి పనిచేయించిన నాయుడుగారిని మరచిపోకపోయినా ఎంతో నేటికి తన పార్లమెంటు నియోజకవర్గంలో అంతర్భాగమైన భీమవరం తాలూకాకే పోతుంటారు.

ఇసుకలో ఓటుపడవ




ఖండవల్లి కృష్ణారావు, తన "పడవ"ను నీళ్లలో గాకుండా, ఇసకలో నడుపుతున్నాడు!
ఓటర్లు ఎట్లా గమ్యస్థానం చేరగలరో ఆలోచించండి!

చేతులలో పెట్టుకోనివ్వండి ఉత్తరోత్తరా రాజా నిరాకరణ? ఇదే నాయుడుగారి కొరపాటు గావచ్చు. కాని యీ యెలక్షన్ పరంగా కాంగ్రెస్ యింత యీ ధైర్యం చేసుకోవటం! కళ్ళు మూసుకొని ఆలోచించి చేయటానికి వీలులేనంత అత్యవసరంగా ఆఖరు క్షణంలో అగ్రనాయకులద్వారా యీ యెత్తు యెత్తుతారేమో అనిపిస్తుంది. కాని అంతా ఫుట్‌బాల్ గాక ముందే జరగకుండా వుండేది. సొంతం చెయ్యకముందే పరిస్థితిని చక్కబెట్టుకోవచ్చును.

ఇది ఒక్క తూర్పుకృష్ణాలోనే గాదు; పశ్చిమకృష్ణాలో కూడాను. తిరువూరు నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి మైలవరంరాజా నరసింహారావుగారు యెలక్షన్ ప్రాపగాండాలో యేకోటి దగ్గర ఆపాటపాడుకూ ఓట్లభిక్షాటనకు బయలుదేరాడు. శ్రీ మహావిష్ణువుకు దశావతారాలే! కాని యీయన అవతారాలు గణనాతీతం! ఓట్ల ప్రచారానికి యీయన యెత్తిన రాజకీయావతారం తెలుగుసీమలో శేషేలేరు. అన్నిపార్టీల రంగులు కుమరోచితంగా పులుముకొంటున్న స్వతంత్రులు!

కాని యెన్ని అవతారాలెత్తినా నిజస్వరూపం వుండక పోదుగదా. అదే యెల్లరకూ తెలిసిన అభివృద్ధి నిరోధక ముఖాపాదాన్ని మాటువదాగిన జమీందారీ అవతారం!

——

# బందరుపార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్అభ్యర్థి దారితప్పుతున్నాడా?

ఇదంతా యిక్కడ కాంగ్రెసుకు చెయ్యటం యిష్టంలేక, తీరుబడిలేనట్లు తిరుగుతున్నట్లుగా గావించే నటనే నంటారు కొందరు.

బందరు అసెంబ్లీ నియోజకవర్గంలో స్టేట్ అసెంబ్లీకి యెన్నికైతే ఆసిమ్మట ఊహాపథంలో నిర్మించుకున్న మంత్రిత్వం లభ్యమయ్యేది. దానికి రాహువులా అడ్డుకడ్డ అచ్యుత రామయ్యకు పనిచేయాలనే ఉత్సాహం యెక్కడ నుంచి పుట్టుకు వస్తుంది? అక్కడక్కడా తప్పనిసరియై అచ్యుతరామయ్యను బలపరచమని బహిరంగంగా చెప్పవలసివచ్చినా చెవటాలగా అదంతా పాలసీకోసం చెప్పినమాటలని చెవిలో ఊదిపోతున్నారట!

ఇక దివి సీమలో సంపూర్ణంగా మౌనము దాల్చి లంకృతులయ్యారట! నాయుడు రాజాలమధ్య సంధానం కుదర్చటంలో రాజాగారి లాయర్ శ్రీనివాసరావుగారు సఫలులయ్యారట!

దీని ఫలితం... చిరకాలంగా కలకత్తా సాధించ గల్గటమేగాక, ప్రజా కాంగ్రెసు ఉపాధ్యక్షుని ఓటమి సంభవమట! గెలిస్తే చిరకాల బ్రహ్మయ్య మంత్రిత్వానికి కనపడుతుంది గదా అంటారు అభిజ్ఞులు.

గుడివాడ తాలూకాలో - అడుసుమల్లి పార్టీతో అనాది వైరుధ్యమున్నందున, కాంగ్రెసు అక్కయ్య కంటకమని మదిలెంచి వంటున లింగయ్యగారికి. కైకలూరులో బసవ శంకరాన్ని సపోర్టు చేస్తున్నారట!

కాని ఇదంతా ఒకరంకులనీ, తుది [illegible]లో పర్స్సే అంతా ఈ తారవుతుందనీ అంటారు. ఆఖరి క్షణంవరకు కృష్ణలో అంతా అస్థిమితమే. అందుకనే ఇటు రమణయ్యనాయుడుతో లాబీ అవుతూనే, యెందుకయినా మంచిదని ప్రజా, లోక్‌పార్టీలతో గూడ రహస్య మంతనాలు జరుపుతున్నాడట వల్లపల్లి. ఈ లోగా అంతటా గట్టిచేసుకొని, పొజిషన్

## ఎన్నికలు: తాజాస్థితి

ఇంతవరకు దేశం మొత్తంమీద పార్లమెంటుకు గాని, అసెంబ్లీకిగాని కలిపి 130 స్థానాల ఫలితాలు ప్రకటింపబడ్డాయి.

పార్లమెంటు స్థానాలు 17 లో కాంగ్రెసుకు 12, ఇండిపెండెంట్లు 4, ప్రజాపార్టీ 1.

రాష్ట్ర అసెంబ్లీలు 113 స్థానాలలో:

| | | |
|---|---|---|
| కాంగ్రెసు | — | 77 |
| ప్రజాపార్టీ | — | 14 |
| కమ్యూనిస్టు | — | 7 |
| స్వతంత్రులు | — | 4 |
| సోషలిస్టు | — | 4 |
| లోక్‌పార్టీ | — | 2 |
| జనసంఘం | — | 1 |
| అంబేద్కర్ | — | 1 |
| ఇతర పార్టీలు | — | 3 |

## మద్రాసు లెజిస్లేటివుకౌన్సిలు - మద్రాసు - నార్తు పట్టభద్రుల నియోజకవర్గము ఓటర్లకు

## సన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి విజ్ఞప్తి

కొందరు మిత్రుల ప్రోత్సాహముతో, నేను పై నియోజక వర్గమునకు అభ్యర్థిగా నిలుచున్నాను.

నేను రాజకీయ రంగములో ప్రధానపాత్రను వహించినవాడనుకాను: అయినను దేశాభ్యుదయమునకు పాటుపడు రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతికఉద్యమములకు నా ఉడుతభక్తిని అర్పించుచు యథాశక్తి పాటుపడుచుండినాను. ముఖ్యముగా గ్రంథాలయోద్యమములో ప్రత్యేకకృషి చేయుచుండినాను.

నేటి మనసంఘము జాతి,మత, కుల ప్రాంతీయ, మాత్సర్యములతో నలిగిపోవుచున్నది. ఇట్టి భావములు ప్రజలమనస్సునుండి తొలిగించి సంఘమును సంస్కరించుట అన్నిసంస్థలకు ప్రధానకర్తవ్యము. ఈ లక్ష్యమును సాధించుటకు ప్రభుత్వములు, శాసనసభలు ప్రత్యేకకృషి చేయవలసియున్నది. ఈ ప్రత్యేక ఆశయమును మనస్సునందుంచుకొని, నేను శాసన సభాసభ్యత్వమునకు పోటీచేయుచున్నాను.

కనుక దయచేసి, మీ మొదటి ఓట్లను నా కిచ్చి శాసనసభకు నన్ను యెన్నుకొనప్రార్థించుచున్నాను.

—సన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డి.

కొవూరు—నెల్లూరుజిల్లా
17—12—51.

ఎ. కాం.

# ఆవుఎక్కడకట్టినాదొడ్లోయీనేసరి!

"తండ్రి మధ్వావారి, తనయుడు
దాదాయ్యడు. తల్లి రామానుజ
మతస్థురాలు......"

—సాధారణంగా ఈ పద్యం వినగానే "ఇది సంభవమా?" అని కొందరు అతివాస్తవికులు ముక్కు మీద వేలువేసుకుంటూ వుంటారు.

మత సంబంధంగా ఒక్క కుటుంబంలో ఇంతమంది భిన్న మతస్థులు వుంటారా? అనేది మనలో చాలామందికి ఆశ్చర్యం కలుగుతూ వుంటుంది—

కాని, మతం అనేది వ్యక్తిగతమైనదని, అది ఆత్మోన్నతికి ఒక సాధనంగా మాత్రమేనని, కాగా ఎవరికి నచ్చిన సాధనాన్ని వారు అనుసరిస్తారని, అందువల్ల పరస్పర గౌరవం, సహనం వుండేటట్లయితే ఎన్ని మతాలైన ఒక కుటుంబంలో మెలగవచ్చునని- తెలుసుకున్న వారికి ఏ బాధా వుండదు- కాని, తమ మతమే గొప్పదనే అహంభావం ప్రబలితే, అందువల్ల మాత్సర్యం పొడసూపించి ఎవరికి వారే యమునా తీరే అయిపోవటం తప్ప అన్య ప్రయోజనం వుండదు.

ఈ మత సహనానికే మచ్చుతునకల్లా వున్న కొన్ని దేశాలు సెటిల్ సిలోన్, ఇండోనేషియా వంటి దేశాలు వున్నాయి- వాటిని చూస్తే విడ్డూరపడవలసిన విషయం వుండదు.

పోతే, మత సంబంధమైన ఇట్టి భిన్నత్వం ఒక కుటుంబంలో వుండడం మన దేశంలో అరుదు. రాజకీయంగా కూడా ఇట్టి భిన్నమతస్థులు ఒకేఒక కుటుంబంలో వుండడం కూడా చాలావరకు అరుదే. అయితే, ఆ అరుదును పోగొట్టిన కీర్తిని సంపాదించే కుటుంబాలు కూడా మనలో వున్నాయనడం నిజంగా మనం గర్వించదగ్గ విషయం!

## ఊసుపోక

ఇలా గర్వించదలచుకున్న వారు వెంటనే కృష్ణా జిల్లా రాజకీయాలలో ప్రవేశించడం చాలా అవసరం - ప్రవేశించిన వెంటనే అన్ని రాజకీయాలు అతిస్తాయి - ఆ రాజకీయాలన్నీ "వ్యక్తిపరమైనవి" అని మీరు గౌరవించగలిగితే, మీరుకూడా ఒక చిన్న "షుగర్ కింగ్" గా మారిపోవచ్చు. లేకపోతే మీరు మీకే చెడిపోతారు సుమా!!

"షుగర్ కింగ్" అంటే జ్ఞాపకం వచ్చింది! కృష్ణా జిల్లాలో వున్న జమీనాలను, రాజులను,

## అడుసుమల్లి గృహాంగణంలో నానాపతాకాల రెపరెపలు!

కాంగ్రెసు ప్రభుత్వం రద్దుచేయటంతో, మరో రకం 'రాజు' లు బయలుదేరారు - వారు "షుగర్ కింగ్" లేకపోతే "షుగర్ కింగ్" - షుగర్ కింగ్ రాజకీయాలతో ఏమీ ప్రమేయం పెట్టుకోరు. రాజకీయాలకేవి కేవలం అర్థరహిత తతంగాలని అనుకున్నారో, ఏమో...!

కాని, "షుగర్ కింగ్" కు రాజకీయాలంటే చాలా మక్కువ. అసలు పంచదారవుంటే అన్ని రకాల చీమలూ చేరుతూ వుంటాయి. అట్లే, రాజకీయాలను "షుగర్ కోటింగ్" తో ఉపాసించే ఆ అడుసుమల్లి వారి చుట్టూ రాజకీయ చీమలు చేరుతూ వుంటాయి.

చేరడమంటే ఇప్పుడేమున్నదిగాని ......

అడగా అడగా ... అన్నట్లు ఆ జస్టిస్ పార్టీ పాయామునిలో ... ఇప్పటికి ఇరవై ఏళ్ళనాడు "లింగంపార్టీ - అడుసుమిల్లిపార్టీ" కృష్ణా జిల్లాలో మహాపాండవుల యుద్ధాన్ని తెచ్చిపెట్టాయి.

పెనుగుడు లింగంపార్టీ అయితే, [illegible] అడుసుమిల్లిపార్టీ, అల్లుడు లింగంపార్టీ అయితే, కొడుకు అడుసుమిల్లిపార్టీ. తండ్రి లింగం పార్టీ అయితే, కొడుకు అడుసుమిల్లిపార్టీ — ఈవిధంగా పూర్తిగా [illegible] కులాలకి కులాలు, గృహాలకి గృహాలు, కుటుంబాలకి కుటుంబాలు మనుష్యులకు మనుష్యులు చీలిపోయారు. చీలి పోయారు. ఇంతేకాదు; 'నా దిగులో దారం ఎక్కడ తెగుతుందన్నట్లు [illegible] లింగంపార్టీ చేరితే, దారంపట్టాన్ని అడుసుమిల్లిపక్షం చేరి, దానికి ఓ పార్టీ ప్రాధాన్యతను కల్పించి, చిత

## ఎలక్షన్ గుర్తుల తమాషా!

'కృషితో నాస్తి దుర్భిక్షం' అంటూ కాడెద్దులకాంగ్రెస్ కష్టపడి పాటుపడితే, కమ్యూనిస్టు తన పనిముట్లతో పాటు పెద్దవైన పళ్ళుచెన్నులను కొడవలితో కోసుకు పోతాడు. తప్పు, నిప్పు పండిన సరిసిరి కాస్తా పైమీద కృషికార్ లోక్ లు జేబులతో చేరి తోలా తప్పు మాత్రమేనని పోల్చుకోబోతారట. ఇక కిసాన్ మిదానంలో ఆడ అంత హైనా తినరాదని పోసునిప్పు పెట్టుకోటే, అపెట్టిన పీక్కు తినటానికి అంబేద్కర్ ఏనుగ వచ్చిందట. ఈ ఆరాటపోరాటాలతో నిలిచి, దిక్కతోచని [illegible] 'ఆశ్రమం' (గుడిసె) ప్రయత్నిస్తుందట!

దశ కూడి వచ్చినా ఏగిరేది, దారమూ తెగి పోయేది...!

ఈవిధంగా చీలదీయడం, కలపడం ఇదంతా రాజకీయాలకు కొత్తగా వంటబట్టిన గుణం. అట్లే ఆ చీలికలన్నీటినీ ఒకచోట చేర్చి పండిరచేయడంకూడా ఈ జిల్లా రాజకీయాలకు అబ్బిన అధికారం!

— 7 వ పేజీలో

### కొవ్వూరు కమ్యూనిస్టు అభ్యర్థి

# చెప్పేవి శ్రీరంగనీతులు!

## తానేమో కమ్యూనిజం ప్రబోధిస్తాడు
## కుటుంబం బ్లాక్ మార్కెట్లో పేరుకెక్కింది

కొవ్వూరు నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీచేస్తున్న బత్యారెడ్డి శంకరయ్య వుపన్యాసవేదికలపైన చెప్పేదంతా ప్రజాస్వామ్యం, నిప్పులైన కమ్యూనిజం. కాని ఆచరణలో పీడ సౌఖ్యం, స్వార్థ జీవితంతోనుండి!

ఈయనకు పెద్ద ఎకరాల మాగాణీ పొలం వుంది. ఈ పెద్దమనిషి రాజకీయాల్లోకి దిగకముందే ఆ ఆస్తిని తన భార్యగారిపేర వ్రాసి పెట్టారు. కుటుంబంలో ఆస్తి పంచుకోన్నా ఈయన పీర అన్న రైతాంగ రెడ్డి కాపురంటూ గాజ్జే వుంటున్నారు. వీరి అన్న ధాన్యం బ్లాక్ మార్కెట్ లో విక్రయించి విశేషంగా ధనం గడించారనిప్పిరితి. కామ్రేడ్ శంకరయ్యకు కూడా అందులో భాగమున్నదట. ఎట్లాయితేనేమి శంకరయ్యకు సంబంధించి అయిదు వేల రూపాయలు జేసి వసూలుచేసిందని, దాదాపు 15, 16 వేల రూపాయలు బర్డీకిమారుతున్నదనిఅంటారు. జిల్లాలో కోవిక్షణ సంబంధించిన దాదాపు 9 వేల రూపాయలు బర్డీకి మారేదానిలో చేరుతుందని ఇందులో గ్రామస్తుల అనుమానం. ఇటీవల కామ్రేడులు, పైతో మ్యానిఫెస్టలకు ఇంకెవరకు శంకరయ్య చెక్కు ఇస్తున్నాడని, ఇది అన్యాయమని [illegible] వారు [illegible] ఈ కథ అంతా చెప్తూ వుంటే కమ్యూనిజం [illegible] పేదప్రజల [illegible] నవనస్తే, వారు [illegible] మా కొట్టే [illegible] అని అంటారు!- కాని ఇదంతా ప్రాణం స్వాహా అని అసలు రహస్యమేమిటంటే వారు చెప్పిన నోరుపెట్టుకొని కొట్టుకుంటారు. శంకరయ్యకు కొవ్వూరు నియోజకవర్గానికి పోటీచేయమని ప్రోత్సహించినప్పుడు చెందటం జరిగిందట. అసలు గుట్టు బయటపడుతుందని, మరెవర్నయినా సెలెక్ట్ చేయండి బాగుంటుంది అని ప్రార్థించారట పాపం!

ఇంకో విషయం: ఈ పెద్దమనిషి తనకిష్టం వాడేంతా బ్లాక్ మార్కెట్ అని నిరసిస్తుంటారు. కాని తన ఇంటిలో ఇటీవలే వారు ధాన్యం రు 25/- ల వంతున (అంటే పుట్టి 500లు వంతున) అమ్మివేసింది. వీరి ఇంటిలో ప్రతినిత్యం సేద బియ్యం 0-13-0 లు వంతున ఎన్నడు కొంటారు. పన్నుకొంటవచ్చు వారికి ధాన్యం అడితే తూముకు రెండురూపాయలు తెమ్మంటారట. ఇదంతా జరిగి వున్నప్పటికి ఈయనే మీ కమ్యూనిస్టు రాజా అని [illegible] వారి అన్న రైతాంగరెడ్డిగారు ఎంత బ్లాక్ మార్కెట్ చేసినా, వారి కామునిపాక్షికా, పేద ప్రజల పేరుతో సమర్థిస్తారు కామ్రేడ్ శంకరయ్య!

ఇదంతా తెలిసికొన్న కొవ్వూరు నియోజకవర్గం ఓటర్లు కామ్రేడ్ బత్యారెడ్డి చెప్పేవి శ్రీరంగనీతులు... అని అనుకొని అభ్యర్థిపో తున్నారు. వీరిని పంపితే ధర్మం జాలగునా అని [illegible] పరిపాలనలో వుంటుందని అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యక్తి స్వార్థపరత్వాన్ని గుర్తించి పాముకంటే ఇప్పుడే కాంగ్రెసు ప్రక్క [illegible] పడుతున్నారు.

—ఒక ఓటరు.


=== క్రిస్మస్ పండుగకు ===

మీరు ఇంపుగా ముస్తాబుకావడానికి — క్రొత్త ఉడుపులు — వివిధ రకాలు
మా వద్ద వచ్చి ఉన్నాయి.
మీరు కోరిన వస్తువులు సరసమైన ధరలకు యిస్తాము
ఒకసారి దయచేయండి



# చిల్లర పార్టీల చేతిలో భవిష్యత్తు పెట్టి అన్యాయమైపోవడమా?

**కాంగ్రెసుకు ఎందుకు ఓటుచేయాలె? (5)**

భారతీయ సాంప్రదాయంలో అనాదినుంచి ఒక నానుడి వాడుకలో వుంది: "ఇల్లు చూచి, ఇల్లాలిని చూడు" అని— ఈ సామెత ఇతే అర్థంలో, భారతదేశంలో వున్న అన్ని భాషల వారిలోనూ కూడా వున్నట్లు చెబుతారు:

అన్ని భాషలలోనూ వున్న ఈ సామెతలో ఒక బ్రహ్మాండమైన అర్థం వుంది: ఏమంటే? "ఇల్లు" ను చూచినట్లయితే, ఇల్లాలినిచూడ నవసరంలేదు. అంటే ఇల్లాలియొక్క సుగుణ సంపత్తికి, సదాచారానురక్తికి ఇల్లు చిహ్నంగా వుంటుంది. శుచి, శుభ్రమూ పొందికైన ఆరోగ్య సూచనలు, పూలమొక్కలు, వెల్ల పొందికైన అలంకరణాలు ఆ యింటిని సింగారించి వుంటే ఆ ఇంటి యజమానురాలు సద్గుణవంతురాలని, సన్మార్గురాలని భావించుకోవచ్చు. ఇట్లే తదితర విషయాలన్నీ ఆ యింటిని చిహ్నంగా తీసికొంటే, ఇల్లాలి మంచితనం వెల్లడి అవుతుంది.

## "ఇలుచూచి - ఇల్లాలినీ చూడు"

—ఇది ఇందలి మహాదర్శం!!

—ఇంటికి, ఇల్లాలికి, వున్న ఈ సంబంధాన్ని, పార్టీకి, పార్టీ నాయకులకు కూడా మనం అన్వయించుకోవచ్చు.

పాశ్చాత్య దేశాలనుండి, ప్రముఖ పత్రికల ప్రతినిధులు భారతదేశానికి రావడము, మనదేశ సంచారం చేసి, ఇచ్చటి విషయాలను గూర్చి తమ పత్రికలకు ప్రత్యేక వ్యాసాలని వ్రాయుటమూ- తరుచుగా జరుగుతూ వుండటం మనం ఎరుగుదుము. ఈ విధంగా వచ్చిన ప్రముఖ రచయితలలో జాన్ గంథర్ ఒకరు. ఆయన "ఇన్ సైడ్ ఏషియా" అనే గ్రంథంలో గాంధీజీ, నెహ్రూజీ మొదలైనవారిని గూర్చి అనేక ప్రసిద్ధ విషయాలు వ్రాశారు. అట్టి వాడు ఇటీవల ఒక వ్యాసంలో ఒక ముఖ్యమైన విషయాన్ని ఉటంకించాడు.

"... గాంధీజీ మహాదాశయానికి కాంగ్రెస్ మహాసంస్థ ఒక రూపకల్పన. గాంధీజీ అనంతరం, గాంధీజీకి వారసుడుగా ఆయన చేత ఎన్నుకొనబడిన నెహ్రూ ఆ 'రూపకల్పన కల్పించిన మరొక విశిష్టరూపం' గా చెప్పుకొనవచ్చు... ఒకవిధంగాచూస్తే గాంధీ నెహ్రూను కాంగ్రెసును సృష్టించి, భారతదేశానికి రెండు చేతులా బహూకరించాడా అనిపిస్తుంది. బండిని, తోలేవానిని గాంధీజీ అప్పగించాడు కనుక ఇక భారతదేశం ముందుకు, ఇంకా ముందుకు ప్రయాణంచేస్తుంది"

- ఈపైవిషయాన్ని మనం ముఖ్యంగా వ్యాఖ్యానించుకొంటే, ఈనాడు, నెహ్రూయే కాంగ్రెసు, కాంగ్రెస్సే నెహ్రూ అని చెప్పుకోవచ్చు. నెహ్రూ నాయకత్వాన ఈనాడు కాంగ్రెసు మరొక మహారూపాన్ని ధరించబోతూవుంది. కాంగ్రెసు సిద్ధాంతాలు, అంగనిర్మాణం, కార్యక్రమాలు - మొదలైన వాటినిగూర్చి నేను కొత్తగా చెప్పుకోవలసిన దేమీలేదు. ఈ ఆశయాల పరంగా నెహ్రూజీ మహానీయవ్యక్తిత్వ ప్రతిభావాన్ని నేడు కళ్లారా చూస్తూనేవున్నాం - కాంగ్రెసును నేటి ఎన్నికలలో గెలిపించవలసిన అవసరాన్ని గూర్చి ఆయన అనేక విధాలుగా చెబుతూవున్నారు - లక్షలాది జనం ఆయన అమృత ప్రవచనాలను విని విశ్వాసచిత్తులవుతూనే వున్నారు.

## అనుభవము, లక్ష్యశుద్ధిగల కాంగ్రెసుకు అప్పగించడం శ్రేయస్కరం!

అయితే ఈ సందర్భంలో మన మొక్క విషయాన్ని గూర్చి విశేషంతో యోచించవలసివుంది:

కాంగ్రెసును విమర్శించే పార్టీలు, వ్యక్తులు నేడు దేశంలో నానారకంపరగా బైలుదేరారు. ఎవరు విమర్శించినా "కాంగ్రెసు ఇది చేయలేదు; అది చేయలేదు" అనేదే మనం ప్రతినిత్యం వింటూవున్నాం. కాని ఈ విమర్శకులు గాని, ఆ విమర్శలను విని వ్యామోహపడే వార్లు గాని ఒక్క విషయాన్ని విస్మరిస్తున్నారు.

మనం ఒక మనిషియొక్క యోగ్యతను గూర్చి తెలుసుకొనేటప్పుడు ఇతడు ఏం చేస్తు వున్నాడు? ఏం శుభకార్యాలుచేశాడు? ఏ విషయంలో తెలివితేటలున్నాయి! అనే విషయాలనుగూర్చి ప్రస్తావించుకుంటాం. కాని, ఇతడు ఏమిచేయలేదు? ఇతని ఏమి చేతకాదు! ఎన్ని చెడు కార్యాలుచేశాడు! అనే చెడుప్రవృత్తినిగురించి లోగట్టా తీయము. ఇది న్యాయము, సహజమూను.

అట్లే, కాంగ్రెసుకు ఓటునీయవలసిన తరుణంలో కాంగ్రెసు ఆశయాలేమిటి? అంగనిర్మాణమేమిటి? కార్యక్రమాలేమిటి? అనే విషయాలనుగూర్చి తెలుసుకొని, అదిఏమి చేసింది, ఇంకా ఏమిచేయసంకల్పించింది? అనే

—తరువాత 7 వ పేజీలో

## విద్యాభివృద్ధి

150 సంవత్సరాల బ్రిటిష్ ప్రభుత్వములోగాని, అందులో 14 ఏళ్ల జస్టిస్ రాజ్యంలోగాని విద్యావిషయం అభివృద్ధి పరుపబడలేదు. మన జిల్లాలో అసలు మిడిలిస్కూలుగూడా లేని తాలూకాలు అనేకంవుండినాయి. కాని కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన నాలుగుసంవత్సరాలలో పుగానే రాష్ట్రం మొత్తంపై రూ. 3,66,00,000 వున్నదాన్ని రూ. 11,39,42000 లకు పెంచింది. అంటే విద్యపై ఇదివరకటికంటె మూడురెట్లు అధికంగా ఖర్చుబెడుతున్నది.

ఒక్క మనజిల్లాలోనే ఈ నాలుగు సంవత్సరాలలో 20 హైస్కూళ్లు స్థాపించబడినాయి. నిర్బంధ ప్రాథమికవిద్య కొన్నిచోట్ల అమలుపరచబడింది.

విద్యారంగంలో కాంగ్రెసుహయాంలో ఇంత అభివృద్ధిజరిగింది. తనకాలంలో ఏమిచేశాడో రామచంద్రారెడ్డిగారిని ప్రశ్నించండి ఏంజవాబుచెప్తాడో!




జమీన్‌రైతు

21—12—1951 :: శుక్రవారము
శ్రీ ఖర, మార్గశిర బహుళ అష్టమి

## అశోక్ మెహతా విమర్శ!

గుడ్డుతెచ్చి పిల్లను వెక్కిరించిందట! అదే విధంగా వుంది సోషలిస్టుడు, పండిట్ నెహ్రూను విమర్శించటం! కాకుంటే సోషలిజంలో కాకలు దీరిన పండిట్ నెహ్రూ సోషలిజంలో పాఠాలు నేర్చుకోవాలని అశోక్ మెహతా అనడమేమిటి?

"సోషలిజం, కమ్యూనిజంలను గురించి, పండిట్ నెహ్రూకు విస్పష్టమైన అభిప్రాయాలు లేనందుకు "చాలా బాధగా వున్నది" అంటాడు అశోక మెహతా!

అంబరవీధిలో, మహా శ్లోకలలో ఊగిసలాడుతుంటే మెహతా సోషలిజం అర్థం కాలేదంటే అంగీకరించగలంగాని, ఇండియాలో సోషలిస్టు బీజములను నాటి, సోషలిజమును పెంచి, పెద్దచేసిన జవహర్‌కు సోషలిజమంటే యేమిటో సరిగా తెలియదని తూలనాడటం, గుడ్డుతెచ్చి పిల్లను వెక్కిరించిన చందంగా వుంటుంది.

ఇండియాలో సోషలిస్టుపార్టీ యీనాటి యీ కాస్త స్థితికి కారణం జవహర్ నెహ్రూయే నని యెవరికి తెలియదు?

కాంగ్రెస్‌లో ఉన్నంతకాలం, జవహర్ రెక్కల నీడన పెరిగిన సోషలిస్టు పార్టీ, కాంగ్రెస్‌ను వీడినంత మాత్రాన్నే గతాన్ని తాము మరచిపోయినా దేశం యెలా మరచిపోతుంది?

సోషలిజమనేది ఒక్కకృటిలో భూడిపడేదందు కాదు. దేశప్రజల అనన్య కష్టాలద్వారా కృషిద్వారా లభించే కష్టఫలితమే సోషలిజం. వైనాకాయకుడు పెాప్ అన్నట్లు సోషలిస్టు సౌధనిర్మాణం ఒక్కక్షణంలో జరిగేదిగాదు. ఒకటివెనుక ఒకటిగా అభివృద్ధి ప్రణాళికల నిర్వహణే సోషలిజం సంస్థాపనకు సరియైన మార్గం.

ఆర్థిక వ్యవస్థకూడ ఒక భవనంవంటిదే. భవన నిర్మాణం ఒక్కకృటిలో మానవ మాత్రునకు సాధ్యంగాదు: పునాదులువేయాల. రాయిపై రాయిపేర్చి, నిర్మించాల, ఇది రోజులమీద జరిగేపని.

అదేవిధంగా సోషలిస్టు ఆర్థికవ్యవస్థకూడ క్రమక్రమంగా నిర్మాణమవుతుందేగాని 'గారడీ వాని మాయ' కాజాలదు.

ఇంతకూ విచారమేమంటే ఈమాత్రం సామాన్య యింగితజ్ఞానంలేకుండా, సోషలిస్టులమనేవారు కండ్లు తెరవకముందే ఇండియాలో సోషలిజమును ప్రచారపరచి నేడు కాంగ్రెస్‌చే సోషలిస్టుమార్గానవడిపించుటకు కంకణంకట్టుకొన్న నెహ్రూనే సోషలిస్టు గానదలచుకొన్నవారు సోషలిస్టులు కాదు సామ్యవటం! అదే ఆశ్చర్యం!

—

## జమీన్‌రైతు ధనికుల పత్రికా?

జమీన్‌రైతు ధనవంతుల పత్రిక కాదు. రీదల పత్రిక. ఐతే రష్యా మానవపుత్రులు విప్లవంద్వారా రాజకీయ ఆర్థిక స్వాతంత్ర్యం సంపాదించాలంటారు. జమీన్‌రైతు శాంతి సాధనాల మీదనే దీటిని సాధించాలంటుంది.

అట్లనే గాంధిమహాత్ముని నాయకత్వంక్రింద ఒక్క నెత్తురుబొట్టు చిందకుండా, సత్యాహింస సాధనాలమీదనే భారతదేశం రాజకీయ స్వాతంత్ర్యంపొందింది. ఆర్థికస్వాతంత్ర్యంకూడా అవిధంగానే సాధించవలసిఉంటుంది. గాంధి మహాత్ముని ఆశయమదే కాంగ్రెసు ఆదర్శమదే కావునదే కాంగ్రెసు పక్షాన్ని బలపరుస్తున్నది.

ధనవంతుల పత్రిక కాదనే దానికి నిదర్శనం కోటాను కోట్లు బీద ప్రజలనుంచి గుంజి, భోగవిలాసాలకు వృధావ్యయంచేస్తున్న జమీందారులను తొలగించడానికి కాసనరీత్యా కృషి చేసింది; చపలీకృతమైనది. రష్యా అట్లుగాదు బలవంతంగా దౌర్జన్యంగా గొంతులుకోసి జమీందారులను తొలగించింది.

తక్కిన ఆర్థికస్వాతంత్ర్యంకూడ యీ విధంగానే శాసనరీత్యా సాధించవచ్చుననేదే జమీన్‌రైతు నమ్మకం.

జమీన్‌రైతు ఆదర్శాలివి:-

(1) సమష్టి వ్యవసాయం మూలముననే ధనిక, పేద ప్రజలను సమరసపరచి, ఆర్థిక సమానత్వమునకు దోహదమివ్వవచ్చును.

భూకామందు పొలం ప్రయుటరీషిప్పు తొలగించవలసినదేమిలేదు. పండిన పంటలో నుంచి. రోజు ఒక దామాషా యివ్వవచ్చును. అతనుకూడ సమష్టి వ్యవసాయములో భాగస్వామిగా వుంటాడు. ఇందువల్ల భూస్వామికి పరిహారమివ్వవలసిన అవసరంవుండదు. ఇదే వ్యవసాయ సంస్కరణల కమిటీకి చేసియిచ్చిన సూచన. ఇది పల్లెటూరుకు సంబంధించినది.

(2) వారికార్మికులాదాయంలో కార్మికునకు భాగమివ్వవలెను. అప్పుడు పరిశ్రమలయందు కూడ ధనిక, పేద తత్వము క్రమముగ నశించి, కార్మికునకు ఆర్థికముగను ఉపకరించును.

(3) ప్రయివేటు వ్యక్తుల ధనమంతా ప్రభుత్వ బాంకులో నిల్వవుంచవలెను దానికి కొద్దిపాటి వడ్డీ ప్రభుత్వము యివ్వవలెను. వ్యక్తులు అప్పులివ్వరాదు. గ్రామానికొక బ్యాంకి వుండవలెను, ఈ డబ్బులో వాళ్లో వంతు నిల్వవుంచి, తక్కిన ధనమంతా ప్రాజెక్టులకు, పరిశ్రమలకు ఉపయోగించవలెను.

(4) వైద్యసౌకర్యము :- ప్రతి పల్లెటూరుకు ఆస్పత్రి పెట్టాలంటే, ప్రస్తుతం వీలుకాదు గావట్టి మాయ్యరు, సెకండరీగేడు టీచర్లందరకు ఆయుర్వేదము, ఆయుర్వేద శిక్షణయిచ్చి సెంట్రల్ మెడికల్ స్టోరునుండి మందులు సప్లయి చేయించి, ఉదయం ఒక గంట సాయంత్రం ఒక గంట గ్రామస్థులకు మందులిచ్చే సౌకర్యం యేర్పాటుచేయవచ్చును. వీరికి జీతం, సొమ్ము మంత్రము చికిత్సలుగూడ తెలిసియుండవలెను. వీరిసలహాలకు కాలాకాలీక సంచార డాక్టర్‌వున్నచాలును. ఈవిధంగా పల్లెటూళ్ళకంతా ప్రస్తుతం వైద్యసౌకర్యాన్ని యేర్పరచవచ్చు.

కాలేజిలలో చదువు విద్యార్థులందరికి ఆరుమాసములు పల్లెటూళ్ల సేవచేసినతర్వాతనే డిగ్రీ లివ్వవలెను.

బి. ఏ., అంతకుపైన విద్యార్థులందరూ పల్లెటూళ్ళసేవ ఆరుమాసాలు చేసినతర్వాతనే వారికి కూడ డిగ్రీయివ్వవలెను.

(5) వయోజనవిద్య:- ప్రతి గ్రామానికి ఒక దినపత్రిక, యితర ముఖ్యపత్రికలు, ఒక రేడియో సెట్టు వుండవలెను. ఉపాధ్యాయుడు ఒకగంట సేపు అన్ని పత్రికల సారాంశమును ప్రజలకు పురాణ కాలక్షేపంగా బోధించవలెను. రేడియో ద్వారా వార్తలనుకూడ బోధించవలెను. ఇందుకుగా ఉపాధ్యాయునకు పంచాయితీ బోర్డునుండి కొంత భృతిని ధాన్య రూపేణా మట్టచెప్పవలెను.

(6) కోర్టులు:- చిన్న చిన్న కేసులన్ని గ్రామపంచాయితీలలోనే విచారణజరిగి, పరిష్కారం కావలెను. అపీలుండకూడదు. జిల్లాకు ఒక జ్యుడిషియల్ అధికారి వుండవలెను. ఖూనీలు వగైరా పెద్దకేసులు జరిగినప్పుడు వెంటనే ఆ అధికారి ఆ ప్రదేశానికివెళ్లి, చుట్టు ప్రక్కల ఐదుగురు పంచాయితీబోర్డు ప్రెసి టెంట్లతో అక్కడ కోర్టుయేర్పరచి, వారం రోజులలోపల ఆ కేసును అక్కడే పరిష్కరించవలెను. తీర్పులు తగాదాలు మాదండ్లలో పరిపెట్టవలెను. అపీలుఅధికారం వుండకూడదు.

ఇవి కొన్ని ముఖ్యమైన సూచనలు – వివరములు తర్వాత. ఈ ఆశయములుగల జమీన్‌రైతు ధనవంతులపత్రికో, సామాన్యులపత్రికో ఆలోచించండి.

ఐతే రష్యాపుత్రులు వ్యక్తులుగా ధనికులను ద్వేషిస్తారు. జమీన్‌రైతు ధనికతత్వముమీదనే గాని ధనికవ్యక్తులమీద ద్వేషం చూపెట్టదు. అదే గాంధిమహాత్ముని అభిప్రాయము.

* * *

విప్లవం లేకుండానే ఈ అన్ని ఆశయాలు శాసనరీత్యా సాధించవచ్చుననేదే జమీన్‌రైతు సంకల్పము. రష్యాపుత్రులు గొంతులుకోసి, హత్యలుచేసి, దోపిడీలుచేసి ఆర్థికస్వాతంత్ర్యం సంపాదిస్తామంటారు. ఇదే వారికీ మాకు భేదం.

స్వార్థపరులు స్వకార్యసాధకులుచేసే ప్రచారాలకు పాఠకులు మోసపోకుందురుగాక!

—

## జమీన్‌రైతుకు బెదిరింపు

శ్రీ కొండవరపు పిచ్చిరెడ్డిగారు యీదినం (21-12-51) పగలు 11 గంటలకు నన్ను ఫోనులోపిలిచి గత మంగళవారం జమీన్‌రైతులో ప్రకటించబడిన "తాళ్లపూడి రైతక్కలు" అనే విషయాన్ని గూర్చి అంత్యము ప్రకటించారని అన్నారు. తెలిసిన విషయం ప్రకటించే వుంటానని, అందులో ఏదైనా అసత్యంవుంటే చెప్పండి సవరిస్తామని చెప్పినాను. కోపోద్రేకంతో "జాగ్రత" అని బెదిరించి ఫోనువదిలి పోయినారు. అసత్యవిషయమేవుంటే సవరించి వ్రాయవచ్చును. 1951 సంవత్సరంలో గూడ భయపరచి లోబరచుకోవాలనుకోవడం చాలా విచారకరమైనవిషయం.

—రామానాయుడు,
మేనేజింగ్ ఎడిటరు.

## సైకిల్ ఉత్సవం

—

రేపు (22 తేది) 2 గంటలకు వి. ఆర్. కాలేజి మైదానంనుండి కాంగ్రెసు యువకుల సైకిల్ వుత్సవం బయలుదేరుతుందని, సైకిల్‌వున్న ప్రతి కాంగ్రెసు అభిమాని వుత్సవంలో కలిసి జయప్రదం గావించాలని కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## డబ్బుతో దొరికాడు

—:o:—

రూ 4468 లతో పరారైన నెల్లూరు నవాబుపేట పుల్లాయ్య గోపాలకృష్ణయ్యను రాజంపేటలో 4317—10—9 లతో అరెస్టు చేసి నెల్లూరుకు తీసికొనివచ్చి, కేసు పెట్టారు.

—

## క్రిస్మస్ పండుగ

ఈ సందర్భమున సరసమైన వెలలకు నూతన వస్త్రముల అమ్మకము.

ఆలశించిన ఆశాభంగము - త్వరపడుడు

బెంగుళూరు సిల్కుజరీచీరలు - మైసూరు జార్జెటు షైపింగుచీరలు - లినాన్ ప్రింటెడ్ చీరలు - స్విట్జరులాండు వాయిల్సు - రంగూన్ వాయిల్సు - బెంగుళూరు - బెనారసు చోళీలు — యింకా అనేకమైన రకములు — మాకడ దొరకును.

## భారతీమార్టు లిమిటెడ్,

298, ట్రంకురోడ్డు — నెల్లూరు.

## మంగళవారం అనుబంధం!

ఎన్నికలయిపోయేవరకు శుక్రవారం సంచికగాక ప్రతి మంగళవారం 'జమీన్‌రైతు' అనుబంధం వెలువడుతుంది. ఎలక్షన్ వార్తలు—విశేషాలు విమర్శలు — వగైరా.

విడిపత్రిక 0-2-0

# రామచంద్రారెడ్డి తప్పుడుప్రచారం

రామచంద్రారెడ్డిగారి మీద వ్యక్తిగతంగా మాకేవిధమైన ద్వేషం యేమీ యున్నట్లులేదు. అది ఆయన కూడా ఆరోపించలేడు. 14 సంవత్సరాలనాడు రాజకీయమునుండి తప్పుకున్నాడు. ఈ 14 సంవత్సరాలుగా ఆయన్ను మేము పల్లెత్తుమాట అనలేదు; విమర్శించలేదు.

తిరగా యీదినం రాజకీయంలోకి చొచ్చుకుంటున్నారు గనుక అదీ తను యేపక్షంలోలేక వ్యక్తిగత అభిప్రాయాలే గాని పక్షసిద్ధాంతాలు ప్రణాళికలు ఆదర్శాలులేవుగాబట్టి, వ్యక్తిగతంగా జమీందారీ మనిషిగా కేవలం పెద్ద భూస్వామిగా ధనిక తత్వవాదిగా ఉంటూ ప్రజాప్రతినిధిగా ఉంటానంటున్నాడు గాబట్టి వొంగవోటుంలేకుండా వీరిని విమర్శించవలసి వచ్చింది.

రెడ్డిగారికి సంబంధించిన ఇంతపెద్ద తన్ను విమర్శిస్తున్నారనే ఆక్రోశంతో తన అంతస్థును తన విషయాన్ని మరచిపోయి ఎల్లెక్షనుగా నవయుగం, కాంతి పత్రికలను గుర్తు తీసుకొని జమీన్‌రైతును, రామానాయుడిని నీచాతినీచంగా విమర్శిస్తున్నాడు!

కాని యిందులో ఒక్క విషయాన్ని మరచిపోతున్నాడు! రామానాయుడు ఏ ఎలక్షన్లలోను నిలబడడంలేదు. ఎవ్వరినీ ఓట్లివ్వమని అడగడంలేదు. అంత పెద్దవాణ్ణి యింత పెద్దవాణ్ణి అని చెప్పుకోడంలేదు. కావున పేజీలకు పేజీలు న్యూస్‌ప్రింటు ఖరాబుచేసి, కాలాన్ని వ్యర్థపుచ్చి విమర్శించడంవల్ల — కాదు తిట్టడంవల్ల — రామచంద్రారెడ్డిగారికి లాభించేదిలేదు; జిల్లాకు ఉపకరించేదిలేదు. ఓటర్లు తెలుసుకొనేదీలేదు. వృథా అంగలార్పుగాని. ఇందులో ఒరిగేదిలేదు.

ఇకముందు వీరికి యింతశ్రమలేకుండా మా విషయం మేమే చెప్పుకోవడం బాగుంటుందేమో!

రామానాయుడు పేదవాడు. దుర్మార్గుడు. చెడ్డవాడు. జమీన్‌రైతు కేవలం పేదలతోకాపున మాయందు గొప్పతనం ఆరోపించి భ్రమపడేటలసిన అవసరంలేదు.

ఏమయ్యా రామచంద్రారెడ్డిగారూ!

మీకు పని తగ్గించేశాము. ఇక మీ వ్రాతలవల్ల మమ్ముల పెద్దవారనుకుంటారేమోనని భయంమాత్రం బాధిస్తున్నది.

ఒక్క విషయంమాత్రం సమాధానం చెప్పవలసివుంటుంది. కస్తూరిదేవివిద్యాలయం డబ్బును తింటున్నారని ఆరోపించారు.

ఏమాదిరి రామానాయుడుకాదుగదా పట్టలేదు. జమీన్‌రైతు యింటిని, ప్రెస్సును కావలసినంత అప్పిచ్చి చెప్పుడుపనివానికి దానిలోనుండి తన సెలభత్యాన్ని గమనుకొనే రామానాయుడుకుయీదుర్గతిపట్టలేదు. విద్యాలయానికి కమిటీవున్నది. వారు లెక్కలు చూస్తున్నారు. ఎలెక్షన్ అయిపోయినతర్వాత ఆ అపహరణమేమిటో నీవు తెల్పి రుజువుచేస్తే రామానాయుడు ఆ పాపానికి తగిన శిక్షను అనుభవిస్తాననని సవాల్ చేస్తున్నాడు. మీకు వీలుంటే ఆ పని చేయండి.

ఒకమాట: వ్యక్తిత్వాలతో సంస్థలమీదకు ధ్వజమెత్తకండి. మీరు యింకా అనేకాళ్ళ ముందు కమిటీ సభ్యులుగా చేరి దాన్ని అభివృద్ధి పరచండి.

* * *

కాని మీరు ప్రజాప్రతినిధిగా నిలబడ్డంతవరకు మిమ్ముల తీవ్రంగా విమర్శించకతప్పదు అందుకు క్షమించండి!

---

## కమ్యూనిస్టు యుద్ధం!

దేశవ్యాప్తంగా హింసాకాండకు ప్లాను వేశారు కమ్యూనిస్టులు. 1917 లో రష్యాలో జరిగిన కమ్యూనిస్టు దురాక్రమణలో పరిపూర్ణత్వంపై పరిశ్రమయత్నాన్ని ప్రారంభించింది కమ్యూనిస్టుపార్టీ.

మార్క్స్, లెనిన్, స్టాలినుల, చైనా లోని కమ్యూనిస్టుల పద్ధతిని ఆర్గనైజ్ చేయ నారంభించారు. రహస్య కరపత్రాలు, సర్క్యులర్లు, పుస్తకాలద్వారా పార్టీ సభ్యులకు సైనికశిక్షణ ఇవ్వనున్నట్టు. దీనికి సంబంధించిన అనేక కరపత్రాలు, రహస్య పత్రాలు ప్రభుత్వంచేతిలో చిక్కాయి.

రైళ్ళు, పాట్‌గన్స్, హ్యాండ్ గ్రెనేడ్లు, రివాల్వర్లు, ట్రైన్‌గన్లు వగైరా ప్రయోగించే విధానం, శిక్షణ... వీటన్నింటి ద్వారా ప్రభుత్వాన్ని హింసాయుతంగా కూలద్రోయటానికి తలపెట్టారు. ఇదంతా తెలిసికూడా ప్రజాస్వామికము, ప్రపంచ ప్రజాభిప్రాయము అనే నీతి సూత్రాలకులోబడి యీ దేశద్రోహులపై రష్యాలోవలె, చైనాలోవలె ప్రతిక్రియను గడంగక, మామూలైన చర్యలకు ప్రభుత్వం పూనుకోవటమే తప్పు! అంతేగాని హింసాత్మకంగా ప్రభుత్వాన్ని కూలద్రోయుటకు తలపడిన కమ్యూనిస్టుల కళ్లల్లో కనుక్కొలేని సానుభూతి చూపగలమా?

---

# నెల్లూరు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సుబ్బారెడ్డిగారి ప్రచారం

సుబ్బారెడ్డిగారి ప్రచారం ఇటు టౌనులో, అటు గ్రామాలలోకూడా చాల జోరుగాసాగుతున్నది. టవునులో ప్రతియిల్లు తిరుగడమే గాకుండా, ప్రతి వార్డులో సభలు జరుపుతున్నారు. ప్రజలు అత్యంత వుత్సాహంతో కాంగ్రెసు అభ్యర్థిని బలపరుస్తున్నారు.

### మూలపేట సభ

యువకులు నిత్యానందం, జానకి, బాబు, పల్లెపాలెము యువకులు 20 తేది సాయంకాలం కాళికాపాలకాలవద్ద పెద్దసభ ఆర్గనైజ్ చేశారు. అధ్యక్షతవహించిన నిత్యానందం తమపేటలో కాంగ్రెసు అభ్యర్థులకు చీలికలేకుండా ఓట్లు రాగలవని చెప్పిరి. సుబ్బారెడ్డి — కోదాలత్తివ చిన్నయ్యగారలు కాంగ్రెసువిజయాలనుగూర్చి, సాధించిన విజయాలనుగూర్చి ముచ్చటించిరి.

20 తేది రాత్రి జండావీధిలో జరిగిన బహిరంగసభలో అన్సారీ, మహబూబ్‌ఖాన్ ప్రభృతులు కాంగ్రెసుఅభ్యర్థులను బలపరుస్తూ వుపన్యసించిరి. నెల్లూరులోని ముస్లిం ఓట్లన్నీ కాంగ్రెసుకు రాగలవు.

22 తేది రైలుకొట్టలో ఒకసభజరుగుతుంది. 23 తేది నెల్లూరు తిప్పరాజువారి సత్రమువద్ద. 24 తేది కనుపూరులో బహిరంగసభలు జరుగును.

### గ్రామాలలో...

గతవారంలో బంగళ్ళ కోదండరామరెడ్డి, ఏ. సి. సుబ్బారెడ్డి ప్రభృతులు పేడూరు ఫిర్కాలో పర్యటించిరి. 20 తేది వరిగొండ వగైరా గ్రామాలకుకూడా పోయివచ్చిరి. కోదండరామరెడ్డి, ఏ. సి. కలసి పనిచేసుకోవడంతో తాలూకాలో పెద్ద మార్పువచ్చింది. 27 గార్ల తిరగడంతప్ప రాఘవరెడ్డిగారి మాట అనుకోనే దిక్కుకనబడడంలేదు. హరిజన పాళెములలో కమ్యూనిస్టులకువుండినదన్న బలం వుత్తబూటకమని తేలింది.

### కమ్యూనిస్టుల సభ: ప్రశ్నలు

టవునులో కమ్యూనిస్టులు సభలు జరుపుతున్నారుగాని ప్రశ్నల పరంపరతో వూపిరి తిరగడంలేదు. గతవారంలో స్టోన్‌హౌస్‌పేటలో జరిగిన సభలో కమ్యూనిస్టు అనంతరామయ్య నోరుపారవేసుకున్నాడు. గాని ప్రశ్నలు వేసేసరికి తెల్లమొగంవేసి దిగాడు.

ఈ వారంలో సంతపేటలో జరిగిన ఒక సభలో కృష్ణారావుగారు ఓటివ్వమంటే "మిమ్ముల్నెప్పుడూ చూడలేదే - మీకేమిటి ఓటిచ్చేది" అని చెప్పిపంపారట ఈవిధంగా వుంది వారి పలుకుబడి!

### రామచంద్రారెడ్డిగారు

రామచంద్రారెడ్డివర్గంకూడా టవునులో సభలు జరుపుతున్నారు. నిన్న స్టోన్‌హౌస్‌పేటలో జరిగిన సభలో కాంగ్రెసుపై విరుచుకు పడేటప్పటికి, ప్రశ్నలవర్షం వుపన్యాసం సాగనీలేదట. పరిపాటి రామచంద్రారెడ్డిగారికి సన్మానం ఈ విధంగా జేస్తుంది!

---

# నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

## సోమయాజుల కేసు

గతవారం వ్రాసినట్లు 14 బండ్లన్నర ధాన్యం పి. సోమయాజులుగారు గత సంవత్సరం పల్లెపాడు వ్యవసాయ మీద డిప్టీతాసిల్దారు మీద పాతూరు రిటెయిల్ డీలరు మీద కొన్ని ఆరోపణలు 18-4-50 తేది కలెక్టరుకు పంపినాడని, మద్రాసు యాంటీకరప్షన్ శాఖకు పంపినారని ఈ సందర్భంలో జిల్లా కలెక్టరు తోగప్పగారు విచారించి అవన్నీ అబద్ధమని తేల్చారట. దాని మీద సోమయాజులుగారిని ప్రాసిక్యూట్ చేసి మద్రాసు రిటెయిల్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ కోర్టులో ఇండియన్ పీనల్ కోడ్ 182,211 సెక్షన్లక్రింద కేసు పెట్టారు. 27-10-51, 19-11-51 తేదీలలో ముద్దాయిహాజరుకు, జామీనుకు వాయిదా వేశారు. 4-12-51 తేది కోర్టు విచారణ జరిగింది. ఆ రోజు వల్లంపల్లె సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మునసబు నాగా గురవయ్య కలెక్టరు తోగప్ప, యాంటీకరప్షన్ డిప్యూటీ సూపరెండెంటు గార్లను విచారించారు. 13-12-51 తేది విచారణలో కనిగిరి డెవలప్‌మెంటు ఆఫీసరు సుబ్బారావు, మాజీ మునసబు ఎన్. యస్. పి. వెంకటేశ్వరరావును విచారించారు. తిరిగా వాయిదా వేయబడివున్నది. సోమయాజులుగారు కలెక్టరుకు పంపించిన రిపోర్టు 2-4-50 తేది పల్లంపల్లెలో ఆరు బండ్ల ధాన్యం పట్టుకున్నారన్న సందర్భంలో బండ్ల వాళ్లు చేరి తీసుకొని పంపిన రిపోర్టులు వగైరా రికార్డులు పరిశీలిస్తున్నారట. సోమయాజులుగారు కనిగిరి తాలూకా కాంగ్రెసుకు కార్యదర్శిగా పనిచేసినవారు.

---

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టర్ పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్సు
11, దక్షిణమాడవీధి — మైలాపూరు — మదరాసు.
బ్రాంచి: 7, ... — ...
తిరుచానూరు బ్రాంచి: 15, ... — ... P.O
— అన్ని మందులషాపులలోను దొరుకును —



మహాత్రిఫలాది
తైలము
రక్తపోటు,
నిద్రాభంగము - శిరోభ్రమ,
మనోదౌర్బల్యములకు
★
కల్పాశ్రమము
నెల్లూరు.

జీవాంజన్



అన్ని జబ్బులకు
నొప్పులకు
జీవాంజన్

JEEVANJAN LABORATORIES LTD.
MADRAS 14

SOLE AGENTS
K. K. PILLAI & Co.
MADRAS 14

స్థాపితము 1920
కుష్ఠు - బొల్లి
ముఖరోగాది చికిత్సా నిపుణులు
కేటలాగు - ఉచితము.
రెడ్డి & కో., [రిజిష్టర్డు.]
H.O. గోపాలపురం-కొవ్వూరు (గోదావరిజిల్లా)
(వయా—నిడదవోలు)
బ్రాంచి:- కావువీధి—నెల్లూరు

పక్షవాతమునకు
PARALYSIS CURE (REG)
...సంపూర్ణంగా పనిచేస్తుంది. ఆవ్యాధి నుండి మిమ్మల విముక్తుల చేస్తుంది. తిరుగుబాటు పడబోదు. వారం మందు. రు 7/- లు.
బొమ్మా కేశవులు,
పక్షవాత (స్పెషలిస్టు) - సంతపేట—నెల్లూరు.

చర్మరక్షక



(REGD)
కురుపులు,
తామర,
కర్పణి,
మొటిమలు,
పొడలు-
గ్యారంటీగా
నివారించును.
చర్మరక్షకడిపో — మద్రాసు-6

శ్రీవాణీ బుక్ డిపో
న్యూస్ పేపర్సు అండ్ బుక్ సెల్లర్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు.
అన్ని విధముల స్టేషనరీ సామానులు,
అన్ని రకాల పుస్తకములు దొరకుచోటు.

మాడల్ లాడ్జి - మద్రాసు
నెల్లూరువారికి భోజనం - వసతులు - శెడిసిర్లు అన్ని సదుపాయాలతో - ప్రత్యేక ఆదరాభిమానాలతో ఆహ్వానిస్తున్నాం. ఒకసారి దయ చేయండి.
విధేయుడు:
తన్నీరు నరసింహులు శెట్టి,
185, గోవిందప్పనాయక్ వీధి—మద్రాసు.

గనోక్స్వెల్
అన్ని సెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

420 అంకణాల స్థలం
అమ్మకం
మునిసిపల్ ఆఫీసు ప్రక్కనే యుండే 420 అంకణముల ఖాళీస్థలం అమ్మబడును.
-: వివరములకు :-
నెల్లూరు, —గుండాల పేరారెడ్డి.



శూలహరిణి
పరిణామశూలలకు
శేకకడుపునొప్పులకు
దివ్యౌషధము
అనుభవ వైద్యశాల
నెల్లూరు
177, గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు.

సిద్ధమకరధ్వజము
( ఔషధరాజము )
దీనిని సేవించినయెడల అగ్నిమాంద్యము, పరిణామశూలలు, క్షయ, అన్ని విధములైన ఉబ్బసము, కంఠవ్యాధులు, వుండవృద్ధి, బోదకాలు, నాడీక్షీణము (నారికురుపు), గుదవ్యాధి, భగందరము, సమస్త వాత వ్యాధులు నశించును.
మంచి జఠరదీప్తినిచ్చును. వీర్యవృద్ధిని కలిగించుటలో అసమానమైనది. ముసలితనంబాపును. జ్ఞాపకశక్తిని కలిగించును. సమస్త వ్యాధులను నశింపజేయు రామబాణ ఔషధం. ఎట్టి పథ్యములేదు. తక్కిన వివరములు మందుతో పంపబడును.
వారంరోజులకు సరిపడు మందు రు 10 లు అగును. వి. పి. ఖర్చులు ప్రత్యేకము.
రక్తపుపోటు — పక్షవాతము మున్నగు వ్యాధులకు ధారా పెండలైన మూలికా స్నానము చికిత్సలు చేయబడును.
—: వివరములకు :—
డా॥ జె. నారాయణయ్య, L. I. M
శ్రీ ఇండియన్ ఫార్మస్యూటికల్స్,
(గవర్నమెంటు రిజిష్టర్డ్)
నెం 165 రు, తిప్పరాజువారివీధి—నెల్లూరు.

యోగ రత్నాకరము
ఆయుర్వేద వైద్యములు నేర్చువారందరు చదువవలసిన గ్రంథము - ద్వితీయసంపుటము రు 13/- ఖర్చులు ప్రత్యేకము.
డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు
కందుకూరివీధి—నెల్లూరు.

కుష్ఠు — బొల్లి
వగైరా మేహసంబంధ — సెగ — సవాయి
వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
క్యాటలాగు ఉచితం.
సి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]
"ఆయుర్వేదాశ్రమము"
గోపాలపురం :: కొవ్వూరుతాలూకా.


# ఎలుకలబాధ పడలేక ఇల్లు తగలపెట్టుకుంటావా?

## అవసరానికి తగినంతగా ఉత్పత్తి పెరగనపుడు అందరికీ న్యాయంగా పదార్థాలందజేసే కంట్రోళ్ళపై అలుకా!

ఈ ఎలక్షన్ కాలంలో సర్వేసర్వత్రా చర్చింపబడుతున్న సమస్యలలో కంట్రోల్స్ ఒకటి. ఏదో ఒక్కందుకు మాత్రం సంతోషం కంట్రోల్సు సంగతి ఆపద్దతే యే పార్టీయుంగో తప్ప, బుద్ధిమంతులందరూ కంట్రోళ్లవల్ల కలుగుతూన్న దుష్ఫలితాలను గురించే ఎక్కువగా ఆలోచిస్తున్నారు. ఉత్పత్తి పెరగనంత కాలం, కంట్రోళ్లు అవసరమేనని, అయితే అందువల్లకలిగే దుష్ఫలితాలు రాకుండా, ప్రజారంజకంగా అవి అమలు జరగాలనీ వారంతా అంటున్నారు. అంతేగాని, ఎలుకలమీద కోపంకొద్దీ యిల్లు తగలపెట్టాలన్నట్లు, కంట్రోళ్లు జయప్రదంగా అమలు జరగలేదనే కారణాన కంట్రోళ్లనే రద్దుచేయాలని బుద్ధిమంతులనటంలేదు.

### కంట్రోళ్ల అవసరం

ఇక, కంట్రోళ్ల అవసరాన్ని - సిద్ధాంతరీత్యా యెప్పుడు అంగీకరించామో - వాటిని విజయవంతంగా - ప్రజానురంజకంగా అమలు జరిపే విషయంలో సహకరించటమే విజ్ఞులధర్మము.

కంట్రోళ్లవల్ల రవాణా నిర్బంధాల బ్లాక్ మార్కెట్లు ప్రబలమై వస్తుపంపకంలో చిక్కులు తెచ్చిపెడుతుంటారా? వాటివల్ల కలుగుతున్న చిక్కులను తొలగించుకోవడంలో సహకరించాలి; బ్లాక్ మార్కెట్ నిర్మూలనానికి తోడ్పడాలి. లేదా కంట్రోళ్ల అవసరం లేనంతగా, యెల్లా కొల్లగా వస్తూత్పత్తి పెంచాలి.

ఉత్పత్తిదార్లు, కొనుగోలుదార్లు మధ్యవ్యాపారుల వారువీరనకుండా ప్రజలందరి నైతిక స్థాయిలు కంట్రోళ్లమూలాన పతనమైందన్న విషయం ప్రభుత్వంగూడ గుర్తించింది. కంట్రోళ్ళవల్ల ఆశించిన సత్ఫలితాలు కలగలేదని ప్రభుత్వము గుర్తించింది.

అందువల్లనే అనవసరంగా యే వస్తువుమీదను ఒక్కక్షణంగూడ కంట్రోళ్లు వుంచదలచలేదు ప్రభుత్వం.

### వస్తూత్పత్తి పెరిగితే కంట్రోళ్లు వుండవు

నిత్యావసరమైన ఉప్పుమీద, బాగా దొరుకుతున్న పెట్రోలుమీద కంట్రోలు సాంతంయెత్తివేసింది. సిమెంటుమీద, చక్కెరమీద పాక్షికంగా కంట్రోలు యెత్తివేసింది. చక్కెరమీదయింకా కంట్రోలు కొంతగా వుండంటే, కనీసపరిమాణంలో తక్కువ ధరకు పేదప్రజలకు చక్కెర అందించాలనే సదాలోచనతోనే!

వస్తువు మార్కెట్లో ధారాళంగా దొరకని పాంతాలలో-అదీ కాదు, గుడ్డలాంటి ముఖ్య జీవితావసర వస్తువుల విషయంలోనే. కంట్రోళ్లు ఒక్క మనదేశంలోనే గాదు; ప్రపంచమంతటా యుద్ధంమూలాన యేర్పడినవున్నాయి ఏదో ఒక రూపంలో అనేక దేశాలలో కంట్రోళ్లు యింకా వుండనేవున్నాయి!

సోషలిష్టు విధానానికి, కంట్రోళ్ళకు అవినాభావ సంబంధం. క్రమపద్ధతిన వస్తూత్పత్తి, పంపకములే సోషలిష్టు విధాన లక్ష్యం. గాన కంట్రోళ్లు సోషలిష్టు ఆర్థిక విధానంలో ప్రధానవిషయం.

అయినప్పటికిన్నీ వర్కింగ్ గూడ కంట్రోళ్ళను తిరస్కరించలేదు. కంట్రోళ్లు వాటివిధి విధానాలు సక్రమంగా జరిగేటందుకు, మార్పులు చేయ ప్రయత్నిస్తూన్నారు. కంట్రోళ్లు తొలగిపోతే విపరీతంగా లాభపడువారలు పెద్ద పెద్ద బ్లాక్ మార్కెటీర్ వ్యాపారవర్గాల ప్రతినిధి యైనవారు జె. ఆర్. డి. మెహతాగూడ కంట్రోళ్ల అవసరాన్ని గుర్తించారు. "కంట్రోళ్లు విధించే నిర్బంధాలను వ్యక్తి లాభాలకోసం యెలా తప్పించుకోవడమా అనే ఆలోచననుమాని, జాతీయార్థిక ప్రణాళికల నిర్వహణ, వ్యాపారకంట్రోళ్ళు ఉత్తమ సాధనాలుగా గుర్తించి, అమలు జరుపుటలో సహకరించుటే, పారిశ్రామిక వ్యాపారవర్గాల ధర్మము" అన్నారు శ్రీ మెహతా!

### కంట్రోళ్ళరద్దు అనుభవం

కంట్రోళ్ళు రద్దుచేసిన అంకోత్సవ మొక్క 1947 ఆఖరు ప్రాంతంలో-ఆహారపదార్థాలపైగల ముఖ్యమైన కంట్రోళ్ళను ప్రభుత్వము యెత్తివేసింది. దానిఫలితం బీహార్‌లో చూచాం. లక్షలాది బీహార్ ప్రజానీకం క్షామదేవత క్రూర దంష్ట్రలమధ్య యిరుక్కునే విషమ పరిస్థితి తయారైంది. ప్రభుత్వం సకాలంలో మేల్కొని, కంట్రోళ్ళు తిరిగి ప్రవేశపెట్టకున్నట్లయితే, ఆహారపదార్థాల ధర భరింపరానంతగా పెరిగి, ఆ పెరిగినధరకుగూడ సామాన్య ప్రజలకు సమృద్ధిగా దొరక్క వేలాది ప్రజలు మృత్యువాత పడియుండెడివారు!

### కొరతకు కారణం

అసలు దేశంలో ఆహార పదార్థాల కొరత యెలా యేర్పడింది? ఆహార పదార్థాల కొరతకు కాంగ్రెసు ప్రభుత్వం కారణం గాజాలదు. ఎంతటి కాంగ్రెసు వ్యతిరేకి అయినా అలాంటి చవుకబారు నిందవు ప్రచారానికి ఒడిగట్టలేడు!

ఏటేటా 50 లక్షలు చొప్పున దేశంలో జనాభా పెరిగిపోతున్న దేగాని, జనాభా పెంపునకనుగుణ్యంగా ఉత్పత్తి పెరగటం లేదు. మామూలు రోజులలోనే- యుద్ధానికి పూర్వకాలంలోనే యేటేటా 10 లక్షల టన్నులకు పైగా బర్మానుండి బియ్యం దిగుమతి చేసుకొనేవారం. ఇపుడా బర్మా బియ్యం దిగుమతి పోయింది. (ఈయేడే 2 లక్షల టన్నులు దిగుమతికి యేర్పాటయింది!)

అదీగాక గత నాల్గేండ్లలో- అతివృష్టి, అనావృష్టులవల్ల దేశమంతటా పంటలు బాగా దెబ్బతిన్నాయి. మామూలుగాగూడ పంట పండలేదు.

పైటన్నింటికితోడు- ఒక్కసారిగా వచ్చిన దేశవిభజన ఫలితంగా- సమృద్ధి పంట భూముల ప్రాంతం పాకిస్థానుకే పోయింది.

అవిభాజ్య భారతం మొత్తంలో పాకిస్థాను జనాభా 8 వ వంతే అయినా, గోధుమ, వరి పంట పండే మాగాణి భూమి మాత్రం పాకి

—కొరత 7 పేజీలో

# ★ గాంధీజీ మహదాశయానికి కాంగ్రెస్ ఒకరూపకల్పన ★

[3-వ పేజీ తరువాయి]

[illegible]

## ప్రకాశంగారి కావలి ఉపన్యాసం

### కాంగ్రెస్ అభ్యర్థికే బలాన్ని చేకూర్చింది!

[illegible]

## కాగితాల పూలలో ప్రాన్నలూరువారి దౌర్జన్యం

కాంగ్రెసును బలపరచినందుకని ఒక ముస్లిం పిర్యాదు.

[illegible]

## కంటోళ్లు

[6-వ పేజీ తరువాయి]

[illegible]

### కాంగ్రెస్ పాలసీ

[illegible]

## షుగర్ కింగ్ రాజకీయాలు

(2 వ పేజీ తరువాయి)

[illegible]




# నీటిపనుల విషయంలో రాఘవయ్యగారి కృషి

—:o:—

పెన్నేలకంటి రాఘవయ్యగారు ఒక్క క్షణం ఊరుకుండే వ్యక్తి గారు. యుక్తవయసు నుంచీ, ఇటీవలిదాకా ప్రజాసేవాకాంక్షను వదులుకోక ఏదో ఒక విషయంలో అవిశ్రాంతంగా పనిచేస్తుంటారు. చీఫ్ సాపు ఫలాని గ్రామంలో లేదంటే అప్పుడే రాఘవయ్యగారి వుత్తరం కలెక్టరుగారికి పోయివుంటుంది. టవునులో ఆహారానికి కటకటగావున్నదంటే వెంటనే సభలు పెడతారు, ఆహారమంత్రికి వ్రాస్తారు, ఏదో ఒకవిధమైన ఆందోళన సాగిస్తూంటారు. ఈ నాల్గైదు సంవత్సరాలలో రాఘవయ్యగారు ఎన్నో విషయాల్లో ఎంతో కృషి చేశారు. అన్నీ వివరంగా చెప్పాలంటే స్థలాభావం. క్లుప్తంగా రెండు మూడు విషయాలు:-

### కృష్ణా పెన్నా ప్రాజెక్టు

కృష్ణా పెన్నా ప్రాజెక్టు విషయంలో రాఘవయ్యగారి కృషి చెప్పుకోదగింది. ప్రాజెక్టును ప్రభుత్వదృష్టికి తెచ్చి ప్రాథమిక కార్యక్రమాలు కొనసాగించడంలో రాఘవయ్యగారు దీక్షగా పనిచేశారు. తాను పార్లమెంటు కార్యదర్శిగావుండగా అమెరికా ఇంజనీరు శావేజిగారిని తీసుకొనివచ్చి, ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలింపజేసిరి. వారిచ్చిన అనుకూల అభిప్రాయాన్ని బట్టి, అంతకుముందు సాధ్యపడదని మూలపడవేసివుండిన ప్రాజెక్టు ముందుకొచ్చినది. దీనికి 130 కోట్లు ఖర్చు కాగలదు. 18 లక్షల ఎకరాలు సాగు కాగలవు.

### కనుపూరు కాలువ

ఈ కాలువ కొరకు 1937 నుండి పాటుబడుతున్నారు. అప్పటి నీటిమంత్రి యాకూబ్ హుసేనుకు దీన్ని గూర్చి నచ్చచెప్పి ఎస్టిమేటు వేయించారు. 1949 నుండి ఈ కాలువ కోస్తలు పూర్తయినవి. దీనికయ్యే ఖర్చు 181 లక్షలు. సాగు కాగల భూమి 78,000 ఎకరాలు.

### నెల్లూరు డెల్టా

ఇసాడిగా పూడిపోయివున్న సర్వేపల్లి, కృష్ణాపట్నం, జాఫర్‌సాహెబు కాలువ పూడిక తీయించుట, మైపాడు వగైరా కొనచెరువుల పారుదల కాలువలను బాగుచేయించుట, సర్వేపల్లి రిజర్వాయరు నీటి మట్టాన్ని ఒక అడుగు హెచ్చించుటకు, ఇడిమేపల్లి భూములకు ముంపు తగులకుండుటకు రాఘవయ్యగారు గావించిన కృషి ఫలించినది. గంగపట్నానికి ప్రత్యేక పారుదల వసతి కలిగించుట, మామిడిపూడి మెట్టభూములకు పారుదల వసతి కల్పించుటలో కొంతవరకు పని జరిగింది. ఇదిగాక సింగారెడ్డి డ్రైయిను, బ్లుడ్డి డ్రైయిను పనులు పూర్తయ్యాయి. నక్కల కాల్వ స్కీముకు వుత్తర్వు అయివుంది.

### కోవూరు డెల్టా

రాఘవయ్యగారి నియోజక వర్గం గాకపోయినా కోవూరు డెల్టాలోగూడా నీటి పారుదల విషయంలో కృషి చేశారు. అల్లూరు ఏటేటా మునిగిపోతున్న మూడువేల ఎకరాల రక్షణకు రాఘవయ్యగారు సూచించిన స్కీము ప్రభుత్వ వుత్తర్వులకు పోయివున్నది. మలిదేవిని కేవలం ఊటకాల్వగానే వుండనిచ్చి, దాని క్రింద పారుదలగల గ్రామాలకు కలిగిరి చెరువు నీరు ఇప్పించుటలో వీరి కృషి ఫలించినది.

### ఆత్మకూరు తాలూకా

చేజర్ల కొండవరాలవద్ద ప్రత్యేకము, ఆత్మకూరు వాటివి చెరువులకు పోస్టేటిపిస్తయి కాలువ వేయబడుతుంది, అల్లూరుకు పెన్నా నుండి పల్లూరుకు లక్షరూపాయల పంపింగుస్కీము. గుడిపాడు చెర్వు మరమత్తు పనులు ఆమోదింపబడినవి. చేజర్లలో మొగలిగాల్వ పనిపూర్తి అయినది. తెలుగురాయపురం పూడిపోయిన కాలువ పునరుద్ధరణ, నాగులవెల్లటూరు కాకినాయుడు చెరువుల మరమత్తు, రాజోలు సప్లయి ఛానల్ స్కీము, బండారుపల్లె పంపింగుస్కీము నాగ్రూరు సిద్ధిరాజు చెరువు పనులలో శ్రద్ధగా పనిచేశారు.

ఆత్మకూరు తాలూకాలోని ఏటి కాలువల మరమ్మతు ఖర్చులను ప్రభుత్వమే భరించాలని సూచించిరి.

ఈ విధంగా రాఘవయ్యగారి కృషి ప్రతి రంగంలోనూ వుంది.

సామాన్యజనంలో కలసిమెలసి వుంటారు. వారిమాట వింటారు. వారిలో తిరుగుతూ, వారి కొరకు ఎంతైనా పనిచేస్తుంటారు. మీ కాకా- శే.

ఎప్పుడూ ప్రజలతో సంబంధంలేని, ప్రజలకు అందుబాటులో లేని, భూస్వాములయి వారి హక్కులకు పోరాడే రామచంద్రారెడ్డి గారితో - అలోచించండి!

---

## జమీన్ రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరమునకు | 10—0—0 |
| అర్థ సంవత్సరమునకు | 5—0—0 |
| విడిప్రతి | 0—3—0 |

---

## తెనాలి సబ్ కోర్టులో

S. C. No. 157 of 1951.

శిష్ట్లా వెంకటేశ్వర్లు .. —వాది.

(1) బుర్రా రామనాథం (2) యీయన ఆవిభక్త కుమారుడు సోమశేఖరరావు వగైరా —ప్రతివాదులు.

యీదావాలో వాదికి ప్రతివాదులకలనిచ్చిన ప్రోనోటు తా|| బాకిని గాను ఉదిక్టు వసూలునకుగాను యీ నెంబరున దావా చేసినంతలో కోర్టున నిమిత్తం 4—1—1952 తేదీకి వాయిదా వేసినారు. యీవిషయమై యీనెంబరు ప్రతివాదులకు ఆక్షేపణలున్నయెడల సదరుతేదీ పగలు 10 గం||లకు సదరు కోర్టువారికి తెలియపరచుకోవలసినది. లేనియెడల యక్స్‌పార్టీ చేయుదురు. గాన యీదుమూలముగా తెలియచేయడమైనది.

—వెంపటి సత్యనారాయణ,
వాదితరఫు ప్లీడరు.

---

## మహా సానుభూతి

కడప జిల్లా మంటపంపల్లె గ్రామం పుట్టంరెడ్డి సుబ్బారెడ్డిగారి ద్వితీయ పుత్రుడు రామిరెడ్డిగారి భార్యయును నెల్లూరు జిల్లా దామరమడుగు గ్రామం వలగాని శేషారెడ్డిగారి ద్వితీయ పుత్రిక అగు అమ్మగారు తే 15.12.51 ది శనివారం రాత్రి 12 గం 10 ని||లకు మంటపంపల్లె గ్రామంలో పరమపదించెను. వీరి కుటుంబమునకు మా సానుభూతి తెలియజేయుచూ వారి ఆత్మ శాంతించుగాక.

సోమారెడ్డి ఆదిరెడ్డిగారి ద్వితీయకుమారుడు.

ఏ రా రె క్షి

దామరమడుగు, 20—12—51.

---


THE

# Growers Exporting & Trading Association Ltd.

సబ్ ఆఫీసు:- 67, అణ్ణాపిళ్లెవీధి—మద్రాసు-1. * హెడ్ ఆఫీసు:- తడ—(P. O.)—నెల్లూరుజిల్లా.

[వ్యవసాయదారుల యొగుమతి వ్యాపారసంఘము]

రైతుసోదరులారా!

పై పేరుతో నెల్లూరు, చిత్తూరు, చెంగల్పట్టు జిల్లాలోని చాలామంది రైతులము షేరు 1కి రు. 100/-ల వంతున రు 5,00,000/- అయిదులక్షల రూపాయల పెట్టుబడి నిర్ణయించుకొని 1913 వ సం||రపు ఇండియన్ కంపెనీల చట్టప్రకారం పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా స్థాపించియున్నాము, ఈ సంఘము సభ్యులకు కావలసిన ఎరువులు, వ్యవసాయపనిముట్లు, ట్రాక్టర్లు బుల్‌డోజర్లు, ఆయిలు యింజన్లు క్రయమునకు సకాలములలో ఇప్పించుటకున్ను; సభ్యులకు కావలసిన ఋణములను వారిఉత్పత్తి సరుకులమీద మితమైనవడ్డీకి ఇప్పించుటకున్ను; సభ్యుల ఉత్పత్తిచేసిన కట్టెలు, ఆహారవస్తువులను సంఘముద్వారా మంచి మార్కెటులకు పంపించి కమిషన్ విక్రయంచేయించి మధ్యవ్యాపారస్థులు పొందుచుండిన లాభములను రైతులకే చేకూర్చి అధికాహారోత్పత్తికి ప్రోత్సాహమిచ్చుటకున్ను; ఫారెస్టుకూపులు చౌకష్టాపు సేవనులను కంట్రాక్టులు చేయుటకున్ను ఉద్దేశించబడియున్నది. పై విధముగా చేయు కమీషన్ వ్యాపారము వల్లనున్ను; ఫారెస్టు కంట్రాక్టుల వల్లనున్ను; ట్రాక్టర్లు, ఆయిలుయింజన్లు, ఎరువులు వగైరా ఏజన్సీలవల్ల రాబడు పర్సంటేజీవలనున్ను; రాబడు లాభములను ప్రతిసంవత్సరాంతంలో ప్రభుత్వానుమతి పొందిన ఆడిటర్లద్వారా లెక్కలు పరిశీలించబడి సర్వసభ్యసమావేశములో అంగీకరించబడినలాభములను ఆయా షేర్ల హోల్డర్లయొక్క దామాషాలప్రకారం పంపకంచేయబడును.

ఈసంవత్సరం మద్రాసులో సబ్ఆఫీసును స్థాపించి 14—7—1951 నుండి కట్టెలు, పేములు కమిషన్ వ్యాపారమును ప్రారంభించి జరుపుచున్నది. పై సం||రం నుండి సరకు కాయల కమీషన్ వ్యాపారం చేయనున్నది. ప్రభుత్వంతరపునయిందు బంజరుభూములను లీజుకుతీసుకుని తోటలను పెంచుటకు ఏర్పాట్లుచేయుచున్నాము. యంత్రములద్వారా వ్యవసాయమును చేయించుటకు తగు ప్రభుత్వపు బంజరుభూములకు అన్వేషణ జరుపుచున్నాము. జర్మనీ మేకర్ హ్యానోమాగ్ ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు, సెకడ్లింగ్ డీసిల్ ఆయిల్ ఇంజన్లు వగైరా వ్యవసాయ యంత్రి పరికరములను సభ్యులకు సరఫరా చేయించుటనుగా పౌల్ ఇండియా కార్పొరేషన్ (మద్రాసు) లిమిటెడ్ వారితో నెల్లూరు, చిత్తూరు, చెంగల్పట్టుజిల్లాలకు ఏజన్సీ అగ్రిమెంటు చేసుకొనయున్నాము. ఈ యంత్రములు కావలసినవారు మాకు తెలిపిన నిఖరమైన వెలలకు సరఫరా చేయించగలము. పొలమును దున్నుటకు ట్రాక్టరును బాడుగులకివ్వబడును.

ముఖ్య గమనిక:- శ్రీహరికోట, దామూరు, కావలి, గూడూరు ఫారెస్టు రేంజిలలోని 1952—53 సం||ల అడవులను, చౌకష్టాపు సేవనులను కంట్రాక్టులుచేయ సంకల్పించబడి అందుకు తగుఏర్పాట్లు చేయబడుచున్నవి. సదరు రేంజిలలోని ఫారెస్టు కంట్రాక్టర్లు ఇదివరకువలె ఐకమత్యమును విడనాడి తానొక్కడే లాభపడవలెననెడి అపేక్షతో వృధాగా పోటీలుచేసుకుని నష్టపడకుండా అందరము ఐకమత్యముతో వారి వారి శక్త్యానుసారం యీ వ్యాపార సంఘములో షేర్లుపొంది ఫారెస్టుడిపార్టుమెంటువారి న్యాయమైనధరలకు, సంఘపేరుతో కంట్రాక్టు చీటు చేయించుకుని యీ సంఘమువల్ల రాబడు అన్నివిధములైన వ్యాపారములలోని లాభములను వారి వారి షేర్ల దామాషా ప్రకారం పంచుకొనుచూ ఐకమత్యముతో యీ సంఘమును బలపరచి సంఘసేవకు తోడ్పడ ప్రార్థించుచున్నాము.

☞ షేరుహోల్డర్లు కానున్నవార్లు తెల్పిన సంకేతములు నిర్ణయించి షేర్లు ఇవ్వబడునుగలము. ఆయా రేంజిలవారు రైతులు, కంట్రాక్టర్ల సమావేశములు జరుపునెడల మేమువచ్చి అన్నియు సవిస్తరముగ వివరపరచగలము. కమిషన్ విక్రయమునకు సరుకులు మద్రాసుకు పంపువారు రవాణావివరములను హెడ్ఆఫీసుకు పంపప్రార్థన. ఇట్లు,

పురంధర అండ్ కో.
మేనేజింగ్ ఏజంట్సు.

19—12—51.


---

## నర్సారావుపేట డి|| ము|| కోర్టులో

O. S. 420 of 1942 E. P. 284 of 1951

చామర్తి వెంకట్రామశాస్త్రులు —డ్రా|| D. H. R.

అడ్డపల్లి వెంకట్రామయ్య వగైరా —(ప్రతివాదులు) - J. Ds.,

యీనెంబరుడిక్రీనిబట్టి వాది వారంటుపనులు జరుపుమా, 4-వ ప్రతివాది అగు అడ్డపల్లి రంగనాయకమ్మ అను ఆమెకు అసలునోటీసులు ముట్టనందున కోర్టువారు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా నోటీసు జారీఅగు నిమిత్తం 17—1—52 తేదీకి వాయిదా వేసినారు. గనుక సదరు ప్రతివాదికిగల ఆక్షేపణలు సదరు తేదీన పగలు 10 గం||లకు హాజరై కోర్టువారికి మనవి చేసుకోవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానించబడును.

—నడింపల్లి వెంకటహనుమంతరావుపంతులు,
డ్రా|| డి|| హో|| తరపు వకీలు.

---

## టెండరునోటీసు

1952—53 సం||లో నెల్లూరు గవర్నమెంటు ఆస్పత్రికిన్ని - గూడూరు - కావలి - కందుకూరు - కనిగిరి - ఉదయగిరి - ఆత్మకూరు గవర్నమెంటు ఆస్పత్రులకున్నూ ఆహార పదార్థములు వగైరా సప్లయిచేయుటకుగాను టెండర్లు సదరు ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్లచే 1952 జనవరి 8-వ తేదీ మంగళవారము మధ్యాహ్నము 2 గంటలవరకు పుచ్చుకొనబడును.

వివరములకు:- ఆయా మెడికల్ ఆఫీసర్లకు వ్రాసిన తెలియగలదు.

నెల్లూరు 17.12.51 }  —సి. సి. రెడ్డి, అసిస్టెంటుసర్జన్—ఇన్‌చార్జి.

---

## మదనపల్లె డి|| ము|| కోర్టులో

O. S. 135 of 41 R. E. P. 392 of 51

E. A. 460 of 51 E. A. 461 of 1951

కూరపాటి శ్రీనివాసులుశెట్టి —పిటీషనరు.

(1) గన్నవరం సుబ్రహ్మణ్యం (2) ఆ రామస్వామయ్య (died) (3) యన్. శ్రీనివాసయ్య —రెస్పాండెంట్సు.

యీ నెంబరులోని పిటీషనరు పై నెంబరులోని డిక్రీ మొత్తాలుదాఖలా స్థావరాస్తిని డిక్రీదారుకిగాను వేలంవేయించగోరి పై R.E.P. 392/51 గల మనవిన్ని సదరువేలంలో పిటీషనరు పాటలు చేయుటకు కోర్టువారి అనుమతి పొందగోరి పై E. A. 461 of 51 గల మనవిన్ని upsetprice రు 1000/- లకు తగ్గించగోరి పై E. A. 460/51 గల మనవిన్ని దాఖలు చేసినాడు. అందుపైన రెస్పాండెంట్లు స్వయంగా గాని, వకీలుద్వారా గాని పై కోర్టులో 16—1—1952 తేదీన పగలు 11 గంటలకు హాజరై ఆక్షేపణలేమైనా వున్నయెడల తెల్పుకోవలసినదనిన్ని, లేనంతట పిటీషనరు తరపు తీర్మానించబడునదనిన్ని తెలియజేయడమైనది.

—వి. సుబ్బయ్య,
పిటీషనరు తరపు వకీలు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St., Nellore.